తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక




హైదరాబాద్ శనివారం 29 - 08 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 1

## సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ అయిలయ్యకు రాఖీ కట్టిన

# మోత్కూరు మార్కెట్ చైర్మన్ విమలవెంకటేశ్వర్లు





ప్రజావారధి/మోత్కూరు

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా మోత్కూరు మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు రాఖీ కట్టారు. సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి రాఖీ కట్టగా, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను యాదగిరిగుట్టలోని ఆయన నివాసంలో కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్పారు. రాఖీ పండుగ సందర్భంగా తొలిసారి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రాఖీ కట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రభుత్వ విప్ అయిలయ్య నియోజకవర్గంలో మహిళలను రాజకీయంగా ప్రోత్సహిస్తూ మంచి అవకాశాలు కల్పిస్తున్నారని, మహిళలకు సోదరులుగా అండగా నిలుస్తున్న నాయకులను రాఖీ పండుగ రోజున కలిసి రాఖీ కట్టి వారితో పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.